క్లుప్తంగా

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

తాడేపల్లిరూరల్: మిచాంగ్ తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందజేయాలని కోరుతూ గురువారం దుగ్గిరాల డిప్యూటీ తహసీల్దార్ యు.రాజేష్‌కు సీపీఎం నాయకులు వినతి పత్రం అందజేశారు. సీపీఎం మండల కార్యదర్శి జెట్టి బాలరాజు మాట్లాడుతూ మిచాంగ్ తుఫాన్ వలన నష్టపోయిన వరి పంటకు ఎకరానికి రూ.20 వేలు, వాణిజ్య పంటలైన మినుము, అరటి, నిమ్మ, తోటలకు రూ.50 వేలు ఇవ్వాలని కోరారు. రెండో పంట సాగుకు జొన్న, మొక్కజొన్న, మినుము, పెసర విత్తనాలు ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేయాలని అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎస్.యోగేశ్వరరావు, వై.బ్రహ్మేశ్వరరావు, కె.కోటయ్య, కె. దావీదు, ప్రభాకర్, సీహెచ్.పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన

ఫిరంగిపురం: మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో గురువారం వికసిత్ భారత్ కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు వివరించేందుకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలు శాఖల అధికారులు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా ఏ పథకాలు అందుతున్నాయనే వాటిపై లబ్ధిదారులకు తెలియజేశారు. కిసాన్ సమ్మాన్ నిధి, కిసాన్ క్రెడిట్ కార్డులు, ప్రధానమంత్రి మాతృత్వ యోజన, ప్రధానమంత్రి ఆవాస్‌యోజన, జలజీవన్ మిషన్ వంటి అంశాలపై లబ్ధిదారులకు వివరించారు. సమావేశంలో సర్పంచ్ ఎం.బాబు, ఈవోపీఆర్డీ నిర్మలాలక్ష్మీకుమారి, జీవిఆర్‌కేమూర్తి, ఏవో వాసంతి, కార్యదర్శి కె.విష్ణువర్ధన్‌రావు, వెంకటేశ్వర్లు, లాంఫాం శాస్త్రవేత్త గంగాదేవి, హేమలత, బీజేపీ నాయకులు ఆర్.నారాయణ, చంద్రశేఖర్, కె.బ్రహ్మయ్య, రాంబాబు, పి.శ్రీనివాసరెడ్డి, ఎం.హనుమంతరావు పాల్గొన్నారు.

హజ్‌యాత్రకు వెళ్లే వారు దరఖాస్తు చేసుకోండి

తాడేపల్లిరూరల్: హజ్ యాత్రకు గుంటూరు జిల్లా నుంచి వెళ్లదలచిన వారు ఈ నెల 20వ తేదీలోపు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని వైఎస్సార్ సీపీ మైనార్టీ విభాగం జిల్లా ప్రధానకార్యదర్శి షేక్ సుభాని తెలిపారు. గురువారం దుగ్గిరాల ముర్తుజానగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత హజ్ కమిటీ తన కార్యకలాపాలను ప్రకటించిందని, హజ్ యాత్రకు వెళ్లేవారు దరఖాస్తులను http://hajjcommiŠsŒæree.gov.ap.in హజ్ కమిటీ వెబ్‌సైట్ ద్వారా పంపాలని అన్నారు. పాస్‌పోర్టు వ్యాలిడిటీ 2025 జనవరి 31 వరకు ఉన్న యాత్రికులు మాత్రమే అర్హులని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి యాత్రికులకు ప్రత్యేకంగా ఆర్థిక సహకారాన్ని అందిస్తున్నారని, ఈ ఏడాది రాష్ట్రం నుంచి 1813 మంది హజ్ యాత్రను విజయవంతంగా పూర్తిచేశారని అన్నారు. హజ్ యాత్ర 2024కు రాష్ట్రం నుంచి 2930 మందికి అనుమతి లభించిందని తెలిపారు.

కులగణనపై పెదవి విప్పని ప్రతిపక్షాలు

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశన



మంగళగిరి: పార్లమెంట్ లోపల ప్రతిపక్షాలు మాట్లాడడం లేదని రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేశన శంకరరావు విమర్శించారు. గురువారం పట్టణంలోని సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమాజంలో అసమానతలు తొలగి సామాజిక న్యాయం జరగాలంటే ఓబీసీ కులగణన తప్పనిసరి అన్నారు. కులగణన చేపట్టడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని విమర్శించారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో మూడు రాష్ట్రాలలో బీజేపీ విజయం సాధించినప్పటికి ప్రధాని మోదీ కులగణనపై మాట్లాడడం లేదన్నారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు కుమ్మరి క్రాంతికుమార్, పారేపల్లి మహేష్, ఉడతా శ్రీనివాసరావు, ఆలా శివాజీ, మంద్రు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాల వినియోగంతో అనర్థం



మంగళగిరి: నగర పరిధిలోని ఆత్మకూరు జాతీయ రహదారి వెంట నిర్మల ఫార్మసీ కళాశాలలో గురువారం మత్తు పదార్థాల వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో స్క్రీన్ ప్రొజెక్టర్ ద్వారా విద్యార్థులకు మత్తు పదార్థాల వలన కలిగే నష్టాలు, భవిష్యత్తు ఎలా అంధకారం అవుతుందో వివరించారు. కార్యక్రమంలో నవజీవన్ బాలభవన్ ప్రతినిధులు గోళ్లమూడి శేఖర్‌బాబు, కళాశాల సెక్రటరీ సిస్టర్ నిర్మల జ్యోతి, ప్రోగ్రాం ఆఫీసర్ నరేష్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్ పాలనలో ఇంటి వద్దకే పథకాలు

- ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు
- పలుచోట్ల ఏపీ వై నీడ్స్ జగన్ కార్యక్రమం



నిడమర్రులో సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, రాష్ట్ర చేనేత విభాగం అధ్యక్షుడు గంజి చిరంజీవి తదితరులు

మంగళగిరి : అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను ఇంటి వద్దకే పంపడం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఘనతేనని ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు అన్నారు. మంగళగిరి నగరంలోని 12వ వార్డు సచివాలయం రత్నాలచెరువు(సూర్యనారాయణ నగర్), నిడమర్రు 1వ సచివాలయాల పరిధిలో ఏపీ వై నీడ్స్ జగన్ (ఏపీకి జగనే మళ్లీ ఎందుకు కావాలంటే) కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ వస్తేనే తమ ఇంటి వద్దకు సంక్షేమ పథకాలు వస్తాయని, లేదంటే మరలా కార్యాలయాలు, అధికారులు, పార్టీల నాయకులు, కార్యకర్తల చుట్టూ తిరిగి లంచాలు ఇచ్చుకోక తప్పదని పలువురు లబ్ధిదారులు స్పష్టం చేశారు. నిడమర్రులో పాల్గొన్న ఎమ్మెల్సీ మురుగుడు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో పయనింప చేస్తున్న జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. ఆయా సచివాలయాల వద్ద సంక్షేమ పథకాల బోర్డులను ఆవిష్కరించి, వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేసి ఇంటింటికి తిరిగి పథకాలను వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర చేనేత విభాగం అధ్యక్షుడు గంజి చిరంజీవి, పట్టణ కన్వీనర్ ఆకురాతి రాజేష్, పట్టణ, రూరల్ జేసీఎస్ కన్వీనర్లు ఎండీ ఫిరోజ్, అన్నపురెడ్డి బ్రహ్మానందరెడ్డి, నాయకులు సంకె సునీత, బెజ్జం రాజాజీ, మల్లవరపు సుధారాణి, తోట శ్రీను, గుంటి రాజ్యలక్ష్మి, మలక్‌బాబు, సాలి ప్రశాంత్, కురగంటి రాజేష్, బియ్యం శ్రీను, కురగంటి ఆదామ్, రజక సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, సాదు ఏడుకొండలు, మర్రెడ్డి శివన్నారాయణ, గాదె సాగర్‌రెడ్డి, కొల్లి శేషిరెడ్డి, సెక్రటరీ ధనలక్ష్మి, సచివాలయాల కన్వీనర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

జగనన్నతోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యం

తాడేపల్లిరూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే అన్ని వర్గాలకు సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని వైఎస్సార్ సీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షుడు బుర్రముక్కు వేణుగోపాలస్వామిరెడ్డి అన్నారు. గురువారం తాడేపల్లి పద్మశాలీ బజార్‌లోని సచివాలయం పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షులు బుర్రముక్కు వేణుగోపాలస్వామిరెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి ఈదులమూడి డేవిడ్‌రాజు హాజరయ్యారు. తొలుత దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ జెండాను మాజీ కౌన్సిలర్ సింకా గంగాధర్ ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో అన్ని వర్గాల ప్రజలకు ఎంతో మేలు జరిగిందని అన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ గెలిపించుకోవాలని అన్నారు. సచివాలయ అడ్మిన్ జగన్నాథం, వెల్ఫేర్ సెక్రటరీ శివకీర్తి మాట్లాడుతూ 12వ సచివాలయ పరిధిలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా సుమారు రూ.15 కోట్ల 54 లక్షల 10 వేలు అందజేశామని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు ముదిగొండ ప్రకాష్, బాలసాని అనిల్, బత్తుల దాసు, సయ్యద్ రసూల్, రెవిన్యూ అధికారి మురళి, సచివాలయ కన్వీనర్లు ఆళ్ల ఉమామహేశ్వరి, తమ్మ స్వామిరెడ్డి, యాదిలి పూర్ణ శంకర్, బూత్ కన్వీనర్లు, స్థానిక నాయకులు సామిరెడ్డి, బండి సుధాకర్‌రెడ్డి, జొన్నల నాగమణి, శ్యామలాదేవి తదితరులు పాల్గొన్నారు.



డిజిటల్ బోర్డు ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

బెటాలియన్‌లో సెమీ క్రిస్మస్ వేడుకలు



మంగళగిరి: నగర పరిధిలోని ఆరో బెటాలియన్ ఆవరణలో గురువారం రాత్రి సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. బెటాలియన్ కమాండెంట్ కేఎస్ఎస్‌వీ సుబ్బారెడ్డి క్రిస్మస్ స్టార్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో అడిషనల్ కమాండెంట్ ఈఎస్ సాయిప్రసాద్, అసిస్టెంట్ కమాండెంట్లు హనుమంతు, మల్లికార్జునరావు, దాసు, ప్రభాకరరావు, శ్రీనివాసరావు, క్రిస్మస్ కమిటీ సభ్యులు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

వెయిట్ లిఫ్టింగ్‌లో విద్యార్థినికి వెండి పతకం

తెనాలిఅర్బన్: గత నెలలో జరిగిన రాష్ట్ర స్థాయి వెయిట్ లిఫ్టింగ్ (50 కిలోల విభాగం)లో తెనాలి శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో ఇంటర్ బైపీసీ చదువుతున్న కె.హర్షిత నాగసాయి రెండవ స్థానాన్ని సాధించి, వెండి పతకం అందుకుందని కళాశాల ప్రిన్సిపల్ బి.తిరుపతిరావు తెలిపారు. గురువారం విద్యార్థినికి శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఆకురాతి రామచంద్రరావు వెండి పతకాన్ని అందజేసి, అభినందించారు. కార్యక్రమంలో చైతన్య విద్యా సంస్థల ప్రిన్సిపల్స్ ఎస్.సునీల్‌కుమార్, కె.శ్రీనివాసరావు, పలువురు అధ్యాపకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కుట్టు మిషను అందజేత

తెనాలి: పట్టణంలోని 16వ వార్డుకు చెందిన నందం విజయలక్ష్మి అనే మహిళ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవడంతో.. అదే వార్డుకు చెందిన యనమద్రి శ్యామ్‌కుమార్ రూ.14 వేల విలువైన కుట్టు మిషనును అందజేశారు. గురువారం సాయంత్రం ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ చేతుల మీదుగా దానిని అందజేశారు. మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అత్తోట నాగవేణి, క్లస్టర్-2 పార్టీ అధ్యక్షుడు షేక్ దుబాయ్‌బాబు పాల్గొన్నారు.

ప్రతిభ కలిగిన క్రీడాకారులను వెలికితీసేందుకే ఆడుదాం ఆంధ్రా

- వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్
- సచివాలయాలకు స్పోర్ట్స్ కిట్స్ అందజేత



స్పోర్ట్స్ కిట్‌లు అందుకుంటున్న సచివాలయ కార్యదర్శులు

తాడికొండ: రాష్ట్రంలో ప్రతిభ కలిగిన క్రీడాకారులను వెలికితీసేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని రూపొందించిందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్ అన్నారు. తాడికొండ మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన ఆడుదాం ఆంధ్రా స్పోర్ట్స్ కిట్‌లు పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ క్రీడల ద్వారా శారీరక దారుఢ్యం, మానసికోల్లాసం పెంపొందించుకోవచ్చని, ప్రతి ఒక్కరూ క్రీడలను అంతర్భాగంగా చేసుకోవడం ద్వారా రోగ నిరోధక శక్తి పెంపొందించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమం కోసం ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా రూ.100 కోట్లు కేటాయించి అందుకోసం అవసరమైన క్రీడా పరికరాలను పంపిణీ చేయడంతోపాటు బహుమతులు అందజేస్తుందన్నారు. ఈ అవకాశాలను ఉపయోగించుకొని గ్రామీణ ప్రాంత క్రీడాకారులు తమ ప్రతిభ నిరూపించుకొని మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఉత్తమ క్రీడాకారులుగా ఎదగాలని సూచించారు. ఆడుదాం ఆంధ్రా కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా పంపించిన స్పోర్ట్స్ కిట్‌లను సచివాలయ కార్యదర్శులు, పీఈటీలు, సిబ్బందికి అందజేశారు.

ఆడుదాం ఆంధ్రాకి రూ.20 వేలు విరాళం

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా కార్యక్రమానికి వసతులు సమకూర్చేందుకు తమవంతుగా సాయమందించాలని కోరగా వైఎస్సార్ సీపీ నాయకులు బెజ్జం సాయిప్రసాద్ రూ.10 వేలు అందజేయగా, మార్కెట్ యార్డు చైర్మన్ చిమటా పూర్ణచంద్రరావు రూ.10 వేలు విరాళం ఇస్తానని ప్రకటించారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ షేక్ నగీనా, నిడుముక్కల సర్పంచ్ మాదాసు రత్నకుమారి, వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల నరసింహారావు, ఎంపీడీవో అత్తోట దీప్తి, ఈవోఆర్డీ వెంకటేశ్వర్లు పలువురు సిబ్బంది, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలు లేకుండా శాశ్వత పరిష్కారం చూపాలి



ఎలక్ట్రికల్ ఎస్‌ఈతో మాట్లాడుతున్న మేయర్ కావటి మనోహర్ నాయుడు

నెహ్రూనగర్: వాసవి క్లాత్ మార్కెట్‌లో విద్యుత్ అంతరాయ సమస్యలు లేకుండా శాశ్వత పరిష్కార చర్యలు తీసుకోవాలని నగర మేయర్ కావటి శివ నాగమనోహర్ నాయుడు ఎ.పి.సి.పి.డి.సి.ఎల్ ఎస్‌ఈని కోరారు. గురువారం మార్కెట్ అసోసియేషన్ సభ్యుల వినతి మేరకు వారితో కలిసి ఎలక్ట్రికల్ ఎస్‌ఈని మార్కెట్‌లో విద్యుత్ అంతరాయ సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కాకాని రోడ్డులోని వాసవి క్లాత్ మార్కెట్‌కు ఉమ్మడి జిల్లావ్యాప్తంగా దుస్తుల కొనుగోలుకు ప్రజలు అధిక సంఖ్యలో వస్తారని, మార్కెట్‌లో షాపుల సంఖ్య పెరిగిందని, అందుకనుగుణంగా మార్కెట్ విద్యుత్ అవసరాలు తీరేలా శాశ్వత పరిష్కార చర్యలు తీసుకోవాలని ఎస్‌ఈ మురళీ కృష్ణాయాదవ్‌ను కోరారు. స్పందించిన ఎస్‌ఈ మాట్లాడుతూ త్వరలో విద్యుత్ శాఖ అధికారులు మార్కెట్‌ను పరిశీలించి డిమాండ్‌ను అంచనా వేసి అందుకు తగిన విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. అసోసియేషన్ అధ్యక్షుడు అద్దగిరి సాంబశివరావు, కార్యదర్శి మురారిశెట్టి సుబ్బారావు, డీఈఈ తిరుమలశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

టెన్త్ విద్యార్థులకు దిక్సూచీగా ఎస్ఎస్‌సీ మోడల్ పేపర్స్



యూటీఎఫ్ నాయకులతో కలిసి ఎస్ఎస్‌సీ మోడల్ పేపర్స్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ లక్ష్మణరావు

గుంటూరు ఎడ్యుకేషన్: పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు అధిక మార్కుల సాధన దిశగా యూటీఎఫ్ ముద్రించిన ఎస్ఎస్‌సీ మోడల్ పేపర్స్ ప్రయోజనం చేకూర్చుతాయని ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు పేర్కొన్నారు. బ్రాడీపేటలోని యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో గురువారం యూటీఎఫ్ రూపొందించిన ఎస్ఎస్‌సీ మోడల్ పేపర్స్ బుక్‌లెట్‌ను ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ లక్ష్మణరావు మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులందరికీ ఈ మోడల్ పేపర్స్ ఉపయుక్తంగా ఉంటాయని చెప్పారు. మోడల్ పేపర్స్ బుక్‌లెట్‌లో ముందుమాటను పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఎస్.సురేష్‌కుమార్ రాశారని తెలిపారు. విద్యార్థులు పరీక్షల్లో అధిక మార్కులను సాధించేందుకు వీలుగా వ్యాపార ధోరణితో కాకుండా నామమాత్రపు ధరకే పుస్తకాన్ని అందించడం అభినందనీయమన్నారు. యూటీఎఫ్ రాష్ట్ర ప్రచురణల కమిటీ చైర్మన్ ఎం.హనుమంతరావు మాట్లాడుతూ వచ్చే ఏడాది మార్చిలో జరగనున్న టెన్త్ పబ్లిక్ పరీక్షల ప్యాట్రన్‌లోనే టెన్త్ సబ్జెక్టుల బోధనలో రాష్ట్రస్థాయిలో నిపుణులైన ఉపాధ్యాయులతో మోడల్ పేపర్లను రూపొందించామని, ప్రతి యేటా అత్యుత్తమ మోడల్ పేపర్లను అందించడంలో యూటీఎఫ్‌కు గుర్తింపు ఉందని చెప్పారు. యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.ఆదిలక్ష్మి, ఎం.కళాధర్ మాట్లాడుతూ విద్యార్థులందరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సంఘ జిల్లా సహాధ్యక్షులు జి.వెంకటేశ్వర్లు, ఏఎల్ శివపార్వతి, కోశాధికారి ఎండీ దౌలా, కార్యదర్శులు సీహెచ్ ఆదినారాయణ, జి.వెంకటేశ్వరరావు, ఎం.గోవిందయ్య, కేదార్‌నాథ్, ఆడిట్ కమిటీ సభ్యులు కోటిరెడ్డి, ప్రభూజీ, ప్రేమ్‌కుమార్, టి.వినోద, అంకమ్మరావు, యశోధర పాల్గొన్నారు.

తైక్వాండోలో మెరిసిన బిందుమాధవి



బిందుమాధవిని అభినందించిన ఎమ్మెల్యే శివకుమార్

తెనాలి: తైక్వాండో జాతీయ పోటీల్లో పతకం సాధించిన ఆరో తరగతి విద్యార్థిని దాసరి బిందు మాధవిని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అభినందించారు. డెహ్రాడూన్‌లో ఈ నెల 1-3 తేదీల్లో జరిగిన 11వ జాతీయ తైక్వాండో పోటీల్లో 41 కిలోల విభాగంలో పాల్గొన్న బిందుమాధవి కాంస్య పతకం సాధించింది. అంతకుముందు స్థానిక జేఎంజే మహిళా కాలేజి ప్రాంగణంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ఇదే విభాగంలో బిందుమాధవి బంగారు పతకం సాధించి, జాతీయ పోటీలకు అర్హత సాధించింది. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ మరెన్నో విజయాలను సాధించాలని ఎమ్మెల్యే శివకుమార్ సూచించారు. బిందుమాధవి స్థానిక గంగానమ్మపేటలోని కేకేఆర్ గౌతమ్ పాఠశాలలో ఆరో తరగతి చదువుతోంది.

వెండితెర వెన్నెల సంతకం సావిత్రి

లక్ష్మీపురం: మహానటి సావిత్రి అంటే వెండి తెర మీద వెన్నెల సంతకమని సినీరంగ విశ్లేషకుడు అవధానుల అమరాచారి, అవగాహన సంస్థ కార్యదర్శి కొండాశివరామిరెడ్డి అన్నారు. స్థానిక అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో సావిత్రి జయంతి వేడుకల్లో భాగంగా ముందుగా ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహానటి సావిత్రి తెలుగు తెరపై ప్రకాశించి మన మధ్యలేకున్నా నేటికీ వెలుగులు చిమ్ముతున్నారన్నారు. అనంతరం సంస్థ సభ్యులు, రచయిత కె.జయకుమార్, విశ్రాంత ఇంజినీర్ ఘనశ్యామాచార్యులు తదితరులు నివాళులర్పించి ప్రసంగించారు.

నగలు పోగొట్టుకున్న ఘటనపై కేసు

గుంటూరు ఈస్ట్: షాపులో మహిళ నగలు పోగొట్టున్న ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. పట్టాభిపురం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శారదాకాలనీకి చెందిన నాగలక్ష్మి హరిహర మహల్‌సమీపంలో ఓ స్వీట్‌షాపులో పనిచేస్తుంది. గత నెల 26వ తేదీ నాగలక్ష్మి మూడున్నర సవర్ల బంగారపు గొలుసు కవరులో పెట్టుకుని జాగ్రత్త పరుచుకుని షాపునకు వెళ్లింది. పనులు పూర్తి చేసుకుని బయటకు వచ్చిన తరువాత వెంట తెచ్చుకున్న గొలుసు ఉన్న కవరు కనిపించలేదు. షాపునకు వెళ్లి పరిశీలించగా బాత్‌రూము వద్ద కవర్ మాత్రమే కనిపించింది. ఘటనపై బాధితురాలు గురువారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పంటల నష్ట నివారణలో ప్రభుత్వ చర్యలు భేష్

- పొలంలో నీరు బయటకు పంపేలా చర్యలు
- అధికారుల కృషి అభినందనీయమన్న రైతులు



రామచంద్రపాలెంలో కాలువ తీయిస్తున్న తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ

మంగళగిరి: పంటల నష్ట నివారణలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను రైతులు కొనియాడుతున్నారు. తుఫాన్ ప్రభావం కారణంగా మంగళగిరి మండలం నూతక్కి, రామచంద్రాపాలెం, పెదవడ్లపూడిలతో ఆయా ప్రాంతాలలో 4427 ఎకరాలు వరి, 247 ఎకరాలు మినుము, 1612 ఎకరాలలో అరటి పంటలు దెబ్బతిన్నాయి. తుఫాన్ ధాటికి కోతకు వచ్చిన వరి, మినుము పంటల కారణంగా రైతులు నష్టపోయారు. రెండు రోజులపాటు జోరుగా కురిసిన వర్షానికి పొలాల్లో వరద నీరు చేరింది. నీటిని బయటకు పంపి పంటలను కాపాడేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలు బాగున్నాయని రైతులు అభిప్రాయపడుతున్నారు. తుఫాన్ వస్తుందని రైతులను అప్రమత్తం చేడయం తోపాటు వర్షం ఆగిన వెంటనే పొలాల్లో నిలిచిన నీటిని బయటకు పంపేందుకు యుద్ధప్రాతిపాదికన పనులు చేపట్టారు. ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే) వ్యవసాయ అధికారులతో కలిసి పంటలను రైతుల పంటల వివరాలను తెలుసుకుని పరిశీలించి నష్టపోయిన రైతులకు వెంటనే ప్రభుత్వ పరిహారం అందించేలా చర్యలు తీసుకున్నారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చర్యలు

తుఫాన్ కారణంగా విద్యుత్ శాఖ నగరంలో సుమారు రూ.20లక్షల ఆస్తి నష్టపోయినట్లు అధికారులు తెలిపారు. పలుచోట్ల విద్యుత్ స్తంభాలు వంగిపోవడం, ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతుల కారణంగా రూ.20లక్షల మేర నష్టం వాటిల్లింది. అయినా విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవడంతో ప్రజలు హర్షం వ్యక్త చేస్తున్నారు. రోడ్లు, గ్రావెల్ రోడ్లు తుఫాను కారణంగా సుమారు 25లక్షల నష్టం వాటిల్లినట్లు అధికారులు తెలిపారు.

ప్రభుత్వ చర్యలు అభినందనీయం



1.68 ఎకరాలలో వరి సాగు చేశా. తుఫాన్‌తో కోతకు వచ్చిన పంట పూర్తిగా తడిసి పోయింది. అధికారుల చర్యల కారణంగా కొంత మేర నష్టం తగ్గింది. వర్షం తగ్గిన వెంటనే ఎమ్మెల్యే ఆర్కే పొలాలను పరిశీలించి పొలాల్లో నిలిచిన నీటిని బయటకు పంపేందుకు యుద్ధప్రాతిపాదికన పొక్లెయిన్‌తో కాలువలు తీయించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వం రైతులకు అండగా నిలబడడం అభిందనీయం.

– తల్లా శ్రీనివాసరావు, రామచంద్రపాలెం, మంగళగిరి మండలం

ప్రజలకు మెరుగైన సేవలందించాలి



ఫిరంగిపురం: ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించాలని ఎంపీపీ షేక్.షహేలానర్గీస్ వైద్య సిబ్బందికి సూచించారు. మండలంలోని నుదురుపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యశాల అభివృద్ధి కమిటీ సమావేశం గురువారం నిర్వహించారు. వైద్యశాలలో ప్రజలకు అందుతున్న సేవలపై రోగులను అడిగితెలుసుకున్నారు. రికార్డులు, మందులు, వ్యాక్సినేషన్ వివరాల గురించి వైద్యురాలు ఫరీనాబేగం తెలియజేశారు. ఎంపీపీ మాట్లాడుతూ గర్భిణులు, బాలింతల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎంతో కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు కార్పొరేట్ స్థాయిలో వైద్యసేవలు అందించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో కృషిచేస్తున్నారని దానిలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పాతభవనాల స్థానంలో కొత్తవి నిర్మించినట్లు తెలిపారు. నూతనంగా నిర్మించిన భవనాన్ని ఆమె పరిశీలించారు. త్వరితగతిన భవనాన్ని అందుబాటులోకి తెచ్చేందుకు కృషిచేస్తామని చెప్పారు. మూడునెలలకోమారు సమావేశాలు నిర్వహించాలన్నారు. సమావేశంలో తహసీల్దార్ పద్మనాభుడు, ఎంపీడీవో విలియమ్స్, సర్పంచ్ జి.నాగమల్లేశ్వరి, ఎంపీటీసీ సభ్యుడు ఐ.సీతారామిరెడ్డి, వైద్యాధికారులు యానీగ్రేస్, సీనియర్ అసిస్టెంట్, సిబ్బంది పాల్గొన్నారు.

11న నగరంలో సైకిల్ ర్యాలీ

నెహ్రూనగర్: కాలుష్య రహిత నగరంగా గుంటూరును మార్చుకోవడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వి నర్చర్ ఐటీ చైర్మన్ సంపూర్ణ పేర్కొన్నారు. గురువారం ఇన్నర్‌రింగ్ రోడ్డులోని కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నగరంలో కాలుష్యాన్ని తగ్గించేందుకు, ప్రతి ఒక్కరూ కాలుష్య రహిత నగర సాధన దిశగా సాగిందేకు యువతతో కలిసి 11న గుంటూరు నగరంలో సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

ఇంట్లో చోరీపై కేసు నమోదు

గుంటూరు ఈస్ట్: ఇంట్లో బంగారు ఆభరణాలు చోరీకి గురైన ఘటనపై పట్టాభిపురం పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని బాధిత మహిళ సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేసింది. వివరాల్లోకి వెళితే శ్యామలానగర్ 1వలైనుకు చెందిన సుజాత అనే మహిళ గృహంలో వారం రోజుల క్రితం ఐదున్నర సవర్ల బంగారు ఆభరణాలు చోరీకి గురయ్యాయి. ఇంట్లో అందరూ ఉన్న సమయంలోనే నగలు చోరీకి గురైనట్లు ఫిర్యాదు చేసేందుకు స్టేషన్‌కు వెళ్లగా పోలీసులు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేసింది. ఈ విషయం సోషల్‌మీడియాలో వైరల్ కావడంతో స్పందించిన పోలీసులు గురువారం చోరీ ఘటనపై కేసు నమోదు చేశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్‌ఓ నరేంద్రబాబు తెలిపారు.

పసుపు వేలము ప్రకటన

బాపట్ల జిల్లా భట్టిప్రోలు మండలం భట్టిప్రోలు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్ నందు ఈ దిగువ తెల్పిన రైతులు పసుపును హామీగా వుంచి ఋణము పొందియున్నారు. వారి యొక్క ఋణము వాయిదా మీరినది. వారికి ఎన్ని పర్యాయములు నోటీసులు ఇచ్చిననూ ఋణము చెల్లించనందున వారి యొక్క పసుపును ఈ దిగువ ఉదహరించిన విధముగా సహకార సంఘముల చట్టం ప్రకారము వేలము వేయబడును అని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ది.11-12-2023 ఉదయం 11.00 లకు, దుగ్గిరాల గ్రామములో

S.No	G.No.	NAME	L.No.	QTS	DATE OF DISBURS	AMOUNT	STOCK PLACE
1	511బి	కోనేటి వెంకట సతీష్ బాబు తండ్రి వెంకయ్య, రావెల	859	99	29.05.2018	470000	[illegible] కోల్డ్ స్టోరేజ్, దుగ్గిరాల
2	532బి	సెంగం మహాలక్ష్మి భర్త సాంబశివరావు - పెదర్లంక	897	122	26.06.2019	5,50,000	[illegible] కోల్డ్ స్టోరేజ్, దుగ్గిరాల
3	896బి	బుల్లా మరియదాసు తండ్రి సుబ్బారావు-కుంచనపల్లి	1645	265	26.06.2020	980000	[illegible] కోల్డ్ స్టోరేజ్, దుగ్గిరాల
4	758బి	భీమిరెడ్డి సాంబిరెడ్డి తండ్రి రామిరెడ్డి, నూతక్కి	1648	288	30.06.2020	1000000	[illegible] కోల్డ్ స్టోరేజ్ దుగ్గిరాల
5	895బి	కొండపనేని మాధవరావు తండ్రి సుబ్బారావు, కొలకలూరు	1653	266	30.06.2020	1000000	[illegible] కోల్డ్ స్టోరేజ్ దుగ్గిరాల

షరతులు : 1) పాటలో పాల్గొనవలసిన వారు వేలము సమయమునకు ముందుగా రూ.5000/-లు ధరావత్తు చెల్లించి పాల్గొనవలెను. 2) పాట పాడుకున్న వారు సొమ్ము రూ.500000/-అదేరోజున చెల్లించి మిగిలిన మొత్తమును సరుకును స్వాధీనపరుచుకున్నరోజున చెల్లించవలెను. 3) పాటను జరుపుటకు మరియు నిలుపుదల చేయుటకు సంఘ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారికి పూర్తి అధికారము ఉన్నది. 4)పూర్తివివరముల కొరకు సంఘ ఆఫీసు పనివేళల యందు సంఘ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారిని సంప్రదించవలెను.

సం/- చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, PACS, భట్టిప్రోలు